A Journal of the NFTE BSNL Members of Andhra Pradesh

# Telespark

Vol. No.17 Editor : Ch.Chandrasekhara Rao, M.A. (Lit.) April, 2016

# NFTE - BSNLని గెలిపించండి - BSNLను, మరియు కార్మికుల ప్రయోజనాలను కాపాడండి.

## గత 11 సం॥లలో కార్మికులు కోల్పోయిన సౌకర్యములు (బిఎస్ఎన్ఎల్ ఈయూ గుర్తింపు కాలంలో)

1. ఎల్‌టిసి, మెడికల**గత 11 సం॥లలో కార్మికులు కోల్పోయిన సౌకర్యములు (బిఎస్ఎన్ఎల్ ఈయూ గుర్తింపు కాలంలో)** సౌకర్యములకు చెల్లు చీటి.

2. ప్రమాదపు అంచున పెన్షన్ (ది.15.06.2016న 60:40 ఆర్డర్ విడుదల (బిఎస్ఎన్ఎల్ ఈయూ గుర్తింపు కాలంలో)

3. గత 6 సం॥ల నుండి బోనస్ చెల్లింపు నిలుపుదల (ఎన్ఎఫ్‌టిఇ గుర్తింపులోనికి వచ్చిన తరువాత నష్ట నివారణ చర్యలు).

తేది 19.10.2015 మరియు తేది 30.03.2016 బోనస్ మీటింగ్‌కు గైర్‌హాజరు ద్వారా నిర్ణయం నిలుపుదల.

4. లోపభూయిష్టమైన 2వ వేతన ఒప్పందం తేది 15.01.2010. ఈ దిక్కుమాలిన ఒప్పందం ద్వారా 17 వేలమంది ఆర్ఎంలకు స్టాగ్నేషన్, జీతంలో వ్యత్యాసములు, సీనియర్-జూనియర్ తారతమ్యములు

5. 78.2% డిఏ మెర్జర్ సాధించలేకపోయారు. (ఎన్ఎఫ్‌టిఇ గుర్తింలోకి వచ్చిన తరువాత తేది 13.06.2013న సాధించుట జరిగినది).

6. కార్మికులకు యమపాశంగా మారిన లోపభూయిష్టమైన ప్రమోషన్ పాలసీ. (వేల రూపాయల రికవరీ, ఎక్కువ స్కేలు నుండి తక్కువ స్కేలుకు డిమోషన్, సీనియర్ టిఓఏ లకు, యావరేజీల పేరుతో ఎంప్లాయీస్‌కు ఆత్మక్షోభ).

7. ప్రమోషన్ పాలసీలో ఎస్.సి./ఎస్.టి. లకు రిజర్వేషన్‌లకు చెల్లు చీటి.

8. పాయింట్స్ సిస్టమ్ ద్వారా కంపాషినేట్ అపాయింట్‌మెంట్ కుదింపు - వేలాది కుటుంబాల ఉసురు పోసుకున్నారు.

9. 78.2% నేటి వరకు హెచ్‌ఆర్ఏ లేదు. మేనేజ్‌మెంట్ ఇచ్చుటకు సిద్ధపడగా - అంత తొందర ఎందుకు అని అడ్డుపుల్ల.

10. ఎఫ్‌డిఏలు 76% పెంచుట జరిగినది.

## ఎన్ఎఫ్‌టిఇ సాధించిన విజయాలు - చేపట్టిన నష్ట నివారణ చర్యలు

2వ వేతన సవరణ ఒప్పందంలో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ అన్ని స్కేల్స్‌లోను మాగ్జిమమ్ ఆఫ్ వేజ్ ను మినిమమ్ పే గా రావలయును అని డిమాండ్ చేయుట జరిగినది. అడిగినది వేలల్లో వచ్చినది వందల్లో, అనగా ఇది రాదు, సాధ్యపడదు, అసాధ్యము అని తెలిసి, మోసం చేయటానికి, మభ్యపెట్టటానికి ఎక్కువ పే స్కేల్‌ను ప్రయోగించారు అని అర్థ అగుచున్నది. ఈ క్రింది టేబిల్ ద్వారా ఈ విషయములు గమనించగలరు.

**కార్మికులకు 'మే డే' శుభాకాంక్షలు**

**The Pay Scales proposed by High Quotation BSNLEU for 2nd PRC and what we got actually is given in the following Table.**

**In all cases only the maximum of the Scale is closer to the minimum of the Scale proposed by BSNLEU**

**This only will happen again in BSNLEU goes for 3rd PRC**

| Scale | Present Minimum | Pay + DP + DA on this on 31.12.2016 | BSNLEU proposed Scale Minimum w.e.f. 01.01.2007 (Col. 3 x 2) rounded to nearest hundred | What we got actually | Actually Benefit |
|---|---|---|---|---|---|
| NE - 1 | 4000 | 6912 | 13800 | 7760-13320 | 848 |
| NE - 2 | 4060 | 7016 | 14000 | 7840-14700 | 824 |
| NE - 3 | 4100 | 7085 | 14200 | 7900-14880 | 815 |
| NE - 4 | 4250 | 7344 | 14700 | 8150-15340 | 806 |
| NE - 5 | 4550 | 7882 | 15700 | 8700-16840 | 838 |
| NE - 6 | 4720 | 8156 | 16300 | 9020-17430 | 864 |
| NE - 7 | 5700 | 9850 | 19700 | 10900-20400 | 1050 |
| NE - 8 | 6550 | 11318 | 22600 | 12520-23440 | 1202 |
| NE - 9 | 7100 | 12269 | 24500 | 13600-25420 | 1331 |
| NE - 10 | 7800 | 13478 | 27000 | 14900-27850 | 1422 |
| NE - 11 | 8570 | 14809 | 29600 | 16370-30630 | 15611 |
| NE - 12 (E-1) | 9850 | 17021 | 34000 | 16390-33830 | -631 |
| NE - 13 (E-2) | 11875 | 20520 | 41000 | 0 | --- |
| NE - 14 (E-3) | 13000 | 22464 | 44900 | 0 | --- |

# 7వ మెంబర్‌షిప్ (ఎన్నికలు) వెరిఫికేషన్, 2016 - కార్మికులకు విజ్ఞప్తి



**కా॥ చంద్రశేఖరరావు,**
**రాష్ట్ర కార్యదర్శి.**

బిఎస్‌ఎన్‌ఎల్ ఇప్పటికి 6 వెరిఫికేషన్స్ జరిగినవి. 1వ వెరిఫికేషన్స్‌లో NFTE-BSNL విజయం సాధించి కార్మికులకు అందించినది. దానిలో ప్రధాన మైనది మరియు చారిత్రాత్మక మైనది.

ప్రభుత్వ పెన్షన్, డాట్, ప్రభుత్వ కంపెనీగా (BSNL) మారుచున్న సమయంలో అనగా సెప్టెంబర్ 2000లో ప్రభుత్వ పెన్షన్ కొరకు సెప్టెంబర్ 22,23,24 తేదీలలో NFTE-BSNL ఆందోళన చేయుచున్న సమయంలో, BSNL యూనియన్ ఆందోళనను నీరుగార్చుటయేగాక, ప్రభుత్వ సర్వీసుకు ప్రభుత్వ పెన్షన్; పి.ఎస్.యు. కు ఈపిఎఫ్ ఉండును. సభ్యులను తప్పుద్రోవ పట్టించుచున్నారు, అవి అనేక విధములా ఎగతాళి చేయుటయేగాక, సమ్మెను నిర్వీర్యము చేయుటకు చేయని ప్రయత్నము లేదు. కాని ఆనాటి కా॥ ఓం ప్రకాష్ గుప్తాగారు చరిత్రను తిరగవ్రాసి, కమ్యూనికేషన్స్, ఆర్థిక, పెన్షన్ మంత్రిత్వ శాఖలు సమావేశపర్చి, కేంద్ర క్యాబినెట్ ద్వారా డాట్ సర్వీసును, BSNL సర్వీసును కలిపి కన్సాలిడేట్ ఫండ్ ఆఫ్ ఇండియా నుండి కేంద్ర ప్రభుత్వమే పెన్షన్ చెల్లించును అనే చారిత్రాత్మక నిర్ణయమును తేది 29.09.2000న తీసుకొనుట జరిగింది. ఇది BSNL ఉద్యోగులకు ఎఎన్ఎఫ్‌టిఇ ఇచ్చిన కానుక. దీనిని అనుసరించి నేడు ఒకలక్షా అరవైవేల మంది ఉద్యోగులు పెన్షన్ తీసుకొనుచున్నారు. కాని BSNL ఈయూ వారు గుర్తింపు లోనికి వచ్చిన తరువాత తేది 15.06.2006న ఈ పెన్షన్ 60:40 ఆర్డర్ ద్వారా ప్రమాదకర అంచునకు తీసుకొని వచ్చినారు.

## 2004-2016 11 సం॥లలో గుర్తింపు సమయంలో ఆర్థిక పరిస్థితి :

1. 2004 సం॥ము నాటికి అనగా BSNL ఈయూ గుర్తింపులోనికి వచ్చు సమయమునకు BSNL వద్ద 44 వేల కోట్ల రిజర్వ్ నిధులు ఉన్నాయి.

2. కంపెనీ 12 వేల కోట్ల లాభాలలో ఉన్నది.

3. 11 సం॥ల గుర్తింపు కాలంలో BSNL ఈయూకు 44 వేల కోట్లు రిజర్వ్ నిధులు కరిగిపోయాయి. 12 వేల కోట్ల కంపెనీ లాభాలు కంపెనీ నష్టాలలో కూరుకుపోయి, 2009 నుండి 67,677 కోట్ల నష్టాలలోకి వెళ్ళిపోయింది. కంపెనీ లాభాలలో ఉన్నప్పుడు హెచ్ఎంటి కంపెనీకి చెల్లించేటట్లు చేయుట జరిగినది.

## 2004-2016 11 సం॥లలో గుర్తింపు సమయంలో ఎంప్లాయీస్ పరిస్థితి :

1. దశాబ్దముల కాలంనాడు సాధించుకున్న ఎల్‌టిసి పోయినది.

2. జీతంతో పొందే మెడికల్ సౌకర్యం గాయబ్ అయ్యింది.

3. చారిత్రాత్మకమైన పెన్షన్ సౌకర్యం 60:40 రూపంలో ప్రమాదకరమైన అంచునకు నెట్టబడినది.

4. 78.2% డిఏ మెర్జర్ దేశంలో అందరికీ జరుగగా, వీరి కాలంలో ఒక్క BSNL వద్ద 68.8%తో సరిపెట్టుకోవలసి వచ్చినది. ఇప్పటికీ హెచ్ఆర్ఏ 78.2%పై చెల్లించుట లేదు.

5. ఎన్ఎఫ్‌టిఇ సాధించిన బోనస్‌ను BSNL ఈయూ సరెండర్ చేసినది. బోనస్ సాధించినప్పుడు BSNL ఈయూ యూనియన్ లేదు.

6. యమపాశంగా మారిన నాన్-ఎగ్జిక్యూటివ్ ప్రమోషన్ పాలసీ.

7. దిక్కుమాలిన ఒప్పందం స్టాగ్నేషన్‌లను తెచ్చింది.

8. 11 సం॥ల ఎంప్లాయీస్ యూనియన్ పాలన చూచిన తరువాత 11 సం॥ల వారి చరిత్ర అర్థమైనది. వారి చరిత్ర

చరిత్రహీనంగా ఉన్నది. బోనస్ సాధించిన చరిత్ర ఎన్ఎఫ్టిఇ ది అయితే – బోనస్‌ను సరెండర్ చేసిన చరిత్ర BSNL ఈ.యూ ది.

మొదట వేతన ఒప్పందంలో ఎన్ఎఫ్టిఇ అప్పటి గుర్తింపులేని 11 యూనియన్స్ అన్నింటినీ ఒక సంప్రదింపుల కమిటీగా ఏర్పాటుచేసి కా॥నంబూద్రిగారిని దానికి కన్వీనర్‌గా పెట్టి 30% ఫిట్‌మెంట్‌తో ఎలాంటి స్టాగ్నేషన్స్, వేతన అంతరాలు పొడచూపకుండా వేతన ఒప్పందం చేయుట జరిగినది. మరలా రెండవ వేతన ఒప్పందం 5 సం॥ల అనంతరం చేయవలయును అని ఒప్పందంచేసి సంతకం చేయుట జరిగినది. దాని ప్రకారం 2వ వేతన ఒప్పందం 2007 జరిగినది. కాని BSNL ఈయూ వారు 10 సం॥లు చేయుట జరిగినది. 5 సం॥ల ఒప్పందము 10 సం॥లకు మార్చారు. దీని వెనుక ఉన్న ఆతర్యం ఏమిటి అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. 2007 ఒప్పందం చేయునపుదు అపుడు ఉన్న 15 గుర్తింపులేని యూనియన్లు BSNL ఈయూ ను అన్ని యూనియన్లు కలసి సంప్రదింపుల కమిటీగా ఏర్పడి మొదటి ఒప్పందంవలె చర్చలు జరుపుదాం అని అడుగగా, నిర్ద్వంద్వముగా నిరాకరించి, తాము మాత్రమే సంప్రదింపులు జరిపే అధికారము కలిగియున్నాము అని చెప్పుట జరిగినది. ఒంటెద్దు పోకడలు, అనుభవరాహిత్యం వలన 17 వేలమంది ఆర్ఎం లకు స్టాగ్నేషన్ వచ్చుట సంభవించినది. అన్ని క్యాడర్లు కలిపి దేశవ్యాప్తంగా దాదాపు 30 వేలమందికి స్టాగ్నేషన్స్ వచ్చినవి. ఇలాంటి పరిస్థితి స్వతంత్ర భారతదేశంలో ఏ వేతన ఒప్పందంలోనూ సంభవించలేదు. ఏ పబ్లిక్ సెక్టార్‌లో ఈ దుస్థితి లేదు.

కావున, కామ్రేడ్స్, 3వ వేతన ఒప్పందం డాట్ ఎంప్లాయీస్ అందరికీ చాలా కీలకమైనది. మరియొక వేతన ఒప్పందమునకు డాట్ ఎంప్లాయీస్ ఎవరూ మిగలరు. 90% ఎంప్లాయీస్ రిటైర్ అవుతారు. ఈ 3వ వేతన ఒప్పందంపైనే డాట్ ఎంప్లాయీస్‌కు పెన్షన్ నిర్ధారించబడును. మనమే కాకుండా మన కుటుంబ సభ్యులు కూడా పెన్షన్ పొందుటకు ఈ 3వ వేతన ఒప్పందం కీలకం. కావున కార్మికులు అందరూ ఒక అందమైన, సంక్లిష్టముగాని 2వ వేతన ఒప్పందములో వచ్చిన స్టాగ్నేషన్స్, సంక్లిష్ట సమస్యలు లేకుండా ఉండవలయును అంటే – ఎన్ఎఫ్టిఇ-బిఎస్ఎన్ఎల్‌కు 51% ఓట్లు వేసి గెలిపించ వలసినదిగా మనవి చేయుచున్నాము.

11 సం॥లు కు BSNL ఈయూకు అవకాశం ఇచ్చి ఉన్నారు. ఎన్ఎఫ్టిఇ కి కూడా కార్మిక సోదరులను అవకాశం ఇవ్వవలసినదిగా కోరి ప్రార్థించుచున్నాము. ఎన్ఎఫ్టిఇ సీరియల్ నెం. 16 కు ఓటువేసి గెలిపించ ప్రార్థన.

ఏప్రిల్ 2013లో రెండవ గుర్తింపు యూనియన్‌గా వచ్చిన కారణంగా, BSNL కు, BSNL కార్మికులకు 11 సం॥లుగా జరిగిన నష్టాలకు నష్టనివారణ చర్యలు మాత్రమే చేపట్టాము అనగా – పెన్షన్‌కు 60:40 ప్రమాదం వాటిల్లగా డాట్ సెక్రటరీ, ప్రధానమంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళి ఆ ఆర్డర్ క్యాన్సిల్ చేయమని కోరుట జరిగినది. బోనస్ సరెండర్ చేయగా, బోనస్ తలుపులు మూసివేయగా, ఆరు సం॥ల నుండి బోనస్ చెల్లింపు నిలుపుదల కాగా, మరలా దానిని తిరిగి చెల్లించేవిధంగా చేసి ఉన్నాము. బోనస్ చెల్లించవద్దు అని ఆందోళనకు దిగిన చరిత్రBSNL ఈయూ కు దక్కినది. 78.2% కాదు అని 68.8% డిఏ మెర్జర్ చేయించగా ఎన్ఎఫ్టిఇ గుర్తింపులోనికి వచ్చిన తరువాత అనగా 13.06.2016న 78.2% డిఏ మెర్జర్‌పై ఒప్పందము చేయించి ఆర్డర్స్ విడుదల చేయించుట జరిగినది. కావున పాలసీ పరమైన నిర్ణయం తీసుకునే విధంగా ఎన్ఎఫ్టిఇ – బిఎస్ఎన్ఎల్ కు 51% గుర్తింపు యూనియన్‌గా ఓట్లువేసి కార్మికులకు సేవ చేసుకునే అవకాశమును ఎన్ఎఫ్టిఇ – బిఎస్ఎన్ఎల్ కు కల్పించవలసినదిగా కోరి ప్రార్థించు చున్నాము.

# 2013-13 సమయంలో ఎన్ఎఫ్‌టిఇ పరిష్కరించిన విషయములు

1. రానున్న 2017లో ఆకర్షణీయమైన వేతన సవరణ.

2. 78.2% వేతన సవరణపై హెచ్ఆర్ఏ చెల్లింపు.

3. లాభాలతో నిమిత్తం లేకుండా బోనస్‌కు హామీ కల్పిస్తాం.

4. ఎటిసి / మెడికల్ / లీవ్ ఎన్‌క్యాష్‌మెంటల్ పునరుద్ధరణ.

5. ఆర్.ఎం. / గ్రూప్ 'డి' తదితర కేడర్ల స్టాగ్నేషన్ సమస్యల పరిష్కారం.

6. ఆర్.ఎం. / గ్రూప్ 'డి' /టెలిఫోన్ మెకానిక్‌ల యూనిఫాం రేట్ల సవరణ.

7. నాన్ ఎగ్జిక్యూటివ్‌లకు ఎగ్జిక్యూటివ్‌ల కనీస వేతనానికి హామీ కల్పిస్తాం.

8. అన్ని కేడర్లలో ఎన్ఇపిపి వల్ల సంభవించే నష్టాల నుండి రక్షణ కల్పిస్తాం.

9. ఎన్ఇపిపిలోని ఎన్‌సి/ఎన్‌టి ఉద్యోగులకు మినహాయింపుతో కూడిన క్వాలిఫైయింగ్ సం॥రాలు.

10. కారుణ్య నియామకాలలో ఎస్‌సి/ఎస్‌టి లకు మినహాయింపుతో కూడిన వెయిటేజి పాయింట్స్.

11. మల్టీ టాస్కింగ్ కేడర్ల (బహుళ కర్తవ్యాలు నెరవేర్చే కేడర్లు) ద్వారా టిఎస్ఎం/ఆర్ఎం/గ్రూప్ 'డి'ల స్థాయి పెంపుదలను సాధిస్తాం.

12. సివిల్/ఎలక్ట్రికల్/టెలికాం ఫ్యాక్టరీ వింగ్‌లలో డిజిగ్నేషన్ల మార్పు.

13. మేనేజ్‌మెంట్ ట్రెయినీ కేడర్లకు నాన్ ఎగ్జిక్యూటివ్‌లకు అర్హత సాధించటం.

14. రూల్ 55 (II) B ద్వారా ఎలాంటి నిర్బంధ ఉద్యోగ విరమణ రానివ్వము.

15. డిలైట్ సిఫార్సుల మేరకు ఎలాంటి ఉద్యోగుల తగ్గింపు ఉండకూడదు.

16. టిఎం/టిటిఏ/జెటిఓ/జెఏఓ తదితర కేడర్లకు ఏటా డిపార్ట్‌మెంట్ పరీక్షలకు హామీ కల్పిస్తాం.

17. 78.2% పెన్షన్ సవరణకు హామీ ఇస్తున్నాం. అలాగే 60% షరతు తదితరాలను తొలగించేందుకు కృషి చేస్తాం.

18. 2000 తరువాత నేరుగా రిక్రూట్‌మెంట్ అయిన ఉద్యోగులకు సూపర్‌యాన్యుయేషన్ ప్రయోజనాలకై కృషి చేస్తాం.

19. ఎంటిఎన్ఎల్ విలీనం, టవర్ కార్పొరేషన్ వంటి ప్రభుత్వ విధానాల కారణంగా తలెత్తే దుష్ఫలితాలపై పోరాడుతాం.

20. టిఎం./టిటిఏ/సీనియర్ టిఓఏ/జెటిఓ/జెఇఓ కేడర్లలో నియమించుటకై విద్యార్హత లేకపోయినా మరియొక స్క్రీనింగ్ పరీక్షకు హామీ.

21. అవినీతిరహిత ట్రాన్స్‌ఫర్ పాలసీ అమలుకు హామీ.

22. సిసిఎల్ పిల్లలు చదువుకున్నంతవరకు మంజూరుకు కృషి.

23. మల్టీ స్కిల్డ్ కేడర్ల సృష్టికి హామీ.

24. 2వ వేతన సవరణలో వచ్చిన స్టాగ్నేషన్, జూనియర్–సీనియర్ వ్యత్యాసములు మొ॥లగు నష్టాలు 3వ వేతన ఒప్పందములో రానివ్వము.

25. లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ – డైరెక్ట్ రిక్రూట్స్ హామీ.

# NFTE (BSNL) - TEPU - SEWA - NFTBE - PEWA

## 7TH MEMBERSHIP VERIFICATION IN BSNL ON 10TH MAY, 2016

## NFTE TARGETS AND PLEDGE

1. Ensuring 2017 wage revision.
2. Settlinig HRA on 78.2%.
3. Ensuring PLI (Bonus) Formula Delinking Profit.
4. LTC/Medical/Leave Encashment Restoration.
5. Settling Stagnation issues of RM/Gr.D/TM.
6. Revision of Uniform Rates for RM/Gr.D/TM.
7. Ensuring Minimum of Executive Scale for Non-Executives.
8. Protesting of losses due to NEPP in all cadres.
9. Concessional Quality Years for SC/ST Employees in NEPP.
10. Concessional Weightage Point for SC/ST compassionate appointment.
11. Upgradation of TSM/RM/Gr.D through Multi Tasking Cadres.
12. Change of Designation in Civil/Electrical/Telecom Factory Wings.
13. Eligibility of Non-Executives for Managaement Trainee Cadres.
14. No compulsory Retirement through Rule 55 (ii) b.
15. No reduction of employees on Deloittee Recommendations.
16. Ensuring year wise Department Examinations for TM/TTA/JTO/JAO etc.
17. Ensuring Pension on 78.2% Pension Revision, removal of 60% conditionality etc.
18. Superannuation beneifts for Direct Recruited Employees.
19. Fighting ill effects of Policies of Government like MTNL Merger, Tower Corporation etc.

**VOTE FOR NFTE**
**ENSURE BETTER FUTURE**

## విజ్ఞప్తి

డిపిఎస్ / డిఎస్ఎస్ / బిపిఎస్ / బిఎస్ఎస్ /, ఆల్ మై డియర్ బ్రదర్స్, SEWA - BSNL CHQ నిర్ణయం ప్రకారం BSNL లో SC/ST ఉద్యోగుల ప్రయోజనాల గురించి తేది 10.05.2016న మెంబర్‌షిప్ వెరిఫికేషన్‌లో NFTE కు మన SC/ST ఓట్లు వేయవలసిందింగా కోరడమైనది. ఆవేశంగా, కోపంగా కాకుండా అనుమానాల్ని వదలి ఒక్కసారి నిజాయితీగా నిజం గురించి ఆలోచించండి.

ఇన్నాళ్ళు BSNL EU కి సపోర్ట్ చేశాం. వరుసగా 6 సార్లు గెలిచి కూడా మనకు ఏమీ చెయ్యలేదని ఋజువైన తర్వాతే, మన ఉన్నతి కోసం NFTE కి మద్దతు ఇచ్చాం.

అందరూ మన సంస్థలోని యూనియన్లే కదా! బయటి వారెవ్వరికీ మద్దతు ఇవ్వటం లేదు.

మనకు ఒకరు మిత్రులు ఇంకొకరు శత్రువులు కాదు. SEWA కు అందరూ సమానం.

EU చెయ్యలేదు కాబట్టే NFTE కి ఈసారి మద్దతు ఇస్తున్నాం. వీళ్ళు చెయ్యకుంటే మళ్ళీ అడిగే అవకాసం కోల్పోతారు.

వాళ్ళకు గెలవటానికి సపోర్ట్ కావాలి. మనకు సమస్యలు పరిష్కరించే వాళ్ళు అవసరం.

మంచి పరిపాలన కోసం మార్పుని ఆహ్వానించాలి. రాష్ట్రాలు వేరైన తర్వాత...

"ప్రజలు మార్పుని కోరకపోయి ఉంటే, తెలంగాణలో టి.ఆర్.ఎస్. అధికారంలోకి వచ్చేది కాదు."

అందరమూ సమిష్టిగా మన అభివృద్ధికోసం NFTE కి ఓటేద్దాము. SC/ST ల పెండింగ్ సమస్యలను సాధించుకుందాం. SEWA Unity వర్ధిల్లాలి.

జై భీమ్! జై భీమ్ ! జై... హింద్!

- B.Hanumantha Rao,
Dy.GS, CHQ - AP Circle

**Respected Senior Leaders, CHQ GB Members, CSs/PCs/DSs, BSs/BPs, Other OBs of Circles, Districts and Branches beloved Aradent Members of SEWA BSNL of all Levels.**

**Jai Bheem,**

**Namo Buddhay.**

We are very much pleased and earnestly thankful to your huge support during 4th All India Conference for electing New CHQ Governing Body in the election held on 28th March, 2016 at CTO Auditorium, Eastern Court, Janpath, New Delhi.

We ar to inform you that SEWA BSNL exetended whole hearted support in favour of BSNLEU for the last 3 Membership Verification with certain conditions. But, the BSNLEU after winning the election with our Massive Support throughout the Country have failed to implement the conditions laid down in the Agreement.

The BSNLEU acted in manner to cheat SC/ST Employees after capturing power into their hands. For example : In NEPP they continuously assured to take initiative to reduce the Quantum of years for SC/St Employees. But, they broke their own Promise and we Waged by sufferings.

The BSNLEU promised to include SC/ST representations in NCM, RCM and LCM. But, they didn't keep up their words. Likewise, our representation in Welfare, Works and Sports Committees also would not have been accommodated as promised by them.

In Toto, the BSNLEU has cheated SEWA BSNL in all aspects and forfeited our gratitude while we were facing Internal Crisis and on the instigation of BSNLEU, Our Unity and

Integrity were totally collapsed. From Solapur AIC and to recent 4th AIC, the BSNLEU has created larger hurdles and went to the Extreme End to spoil our SEWA BSNL by picking up very few dissidents and made all sorts of methods to adopt ‘Divide and Rule Policy’ for their Personal Gain.

Even after Solapur All India Conference and Free and Fair Democratic Election and against our Apex Body Decision, they pronounced and delcared an Expelled Person as ‘GS’ illogically and undemocratically and similarly they adopted the same yardstick in some Circles also.

Therefore, due to the Discredited ways and source of BSNLEU, Our SEWA BSNL unable to forgive the Anti SC/ST activities of BSNLEU.

In this circumstances, the CHQ of SEWA BSNL, in the larlger interest of SC/ST Employees, resolved to adopt a strategy “TO VETO BSNLEU AND TO SUPPORT (VOTE) NEFT BSNL” in the forthcoming 7th Membership Verification which is to be held on 10.05.2016 by inking Clear Memorandum of Understanding whcih will flourish the Future of SC/ST Employees in their Official Career.

Dear Leaders, we hope you all will satisfy with our decision and co-operate with SEWA BSNL CHQ to reach our Main Goal.

Thanking you,

Fraternally yours,

P.N.PERUMAL,
National President.

N.D.RAM,
General Secretaru.
SEWA BSNL CHQ
New Delhi.

**TF-1/5(d), dated : 16.03.2016.**

**Subject : Relaxation to SC/ST employees in NEPP - Reg.**

Respected Madam,

Kindly recall the discussions on the issue during National Council meetking of 10th instant. We demanded reductin in periodicity for grant of upgradations in NEPP to SC/ST employees.

It is stated that the Uion vide letter TF-1/5(d), dt.27.01.204 referred the matter to “Chairperson of the Parliamentary Standing Committee for Welfare of SC/ST Employees” on the subject who in turn forwarded the same to DoT as well as to CMD, BSNL vide No.8(87)/SC TC/2014, dt.20.05.2014 for redressal of the grievance.

It is pertinent to state that the DoT absorbed employees get concession of 4 years in NEPP. Such concession is in vogue in some PSUs. The SC/ST staff are agitated due to fact that relaxation in residency period was available in OTBR/BCR promotions in DoT period.

We shall feel obliged in case appropriate decision in taken is the matter.

With best regards,

Yours faithfully,
**Sd/- Chandeshwar Singh**
General Secretary

**బోనస్‌పై బిఎస్ఎన్ఎల్ మేనేజ్‌మెంట్ బిఎస్ఎన్ఎల్ ఈయు జనరల్ సెక్రటరీ కా॥అభిమన్యుకు ఇచ్చిన ఘాటైన సమాధానం**

**ఇలాంటి సమాధానం ఏ జనరల్ సెక్రటరీకి అటు బిఎస్ఎన్ఎల్‌గాని లేక డిఓటిగాని ఇప్పటివరకు ఇవ్వలేదు.**

**కార్పొరేట్ ఆఫీసువారి ఉత్తరం – తెలుగు అనువాదం**

Lr.No.BSNL/7-2/SR/2016, dtd. : 06.04.2016.

జనరల్ సెక్రటరీ, BSNL EU

న్యూ ఢిల్లీ వారికి,

**విషయం : ఆందోళనా కార్యక్రమమునకు తాకీదు ఇచ్చుట గురించి.**

మీరు ఇచ్చిన UF/1 తేది 04.04.2016 మీరు మరియు మరియొక ఇద్దరిచే సంతకం చేయబడిన 02.04.2016న తలపెట్టిన ఆందోళనా కార్యక్రమము మా దృష్టికి వచ్చినది. దీని ప్రకారం కార్పొరేట్ ఆఫీస్ / సర్కిల్ మరియు ఎస్ఎస్ఏ స్థాయిలో ధర్నాలు నిర్వహించుటకు మరియు 08.04.2016 నుంచి సహాయ నిరాకరణ చేయుటకు నోటీసు ఇచ్చియున్నారు. 10.05.2016న మెంబర్‌షిప్ వెరిఫికేషన్ జరగనున్నది. మీరు చేపట్టిన సమస్యలు ప్రస్తుతం చర్చలలో ఉన్నవి. ఇటువంటి సమయంలో మీరు చేపట్టనున్న ఆందోళనా కార్యక్రమము సహేతుకము కాదు అని భావిస్తున్నాము.

మీ ఉత్తరమునందు పొందుపర్చిన ఆందోళనలు నిరాధారమైనవి అని తెలియజేస్తున్నాము. కార్పొరేట్ ఆఫీసు మరియు ఎన్ఎఫ్‌టిఇ యూనియన్ల మధ్య రెండంకెల బోనస్ గురించి తెరవెనుక ఒప్పందం కుదిరిందని మీరు చేస్తున్న ఆరోపణలు సత్యదూరం, అబద్ధం అని తెలియజేస్తున్నాను. ఈ ప్రచారాన్ని మేనేజ్‌మెంట్ తీవ్రంగా పరిగణిస్తూ, మీరు చేస్తున్న ఈ అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని BSNL EU కు సలహా ఇస్తున్నది.

BSNL EU నాయకులు ఒక్కరు కూడా కార్పొరేట్ ఆఫీస్ అధికారులతో చర్చలకు రాకుండా, చర్చలలో పాల్గొనకుండా, జరగని విషయాలను ఊహించుకొని, తప్పుడు ప్రచారం చేస్తూ సంస్థను, సంస్థ పరువును దిగజార్చటం దురదృష్టకరం. కావున ఇకపైన ఇటువంటి చట్టవ్యతిరేకమైన, నిరాధారమైన విషయాలను ప్రచారం చేయటం ఉభయులకు మంచిదికాదని సలహా ఇస్తున్నాము.

పైన జరుగుతున్న విషయాలను దృష్టిలో ఉంచుకొని తెలియ జేయునది ఏమనగా...

"బోనస్ నిమిత్తం ఇంతరవకు ఎటువంటి సమావేశమూ ఏ యూనియన్‌తోనూ సంపూర్ణంగా జరుగలేదు. త్వరలో బోనస్ విషయమై చర్యలు జరుగును. అందుకు త్వరలో నిర్ణయించబడును అని గమనించగలరు.

ప్రస్తుత పరిస్థితులలో మనముందు మెంబర్‌షిప్ వెరిఫికేషన్ ఉన్నందున సమ్మెలు, ధర్మాలు ప్రక్కనపెట్టి సంస్థ మనుగడకు జరుగనున్న వెరిఫికేషన్ కార్యక్రమాలను శాంతియుతంగ నిర్వహించుటకు సహకరించగలరని విన్నవిస్తున్నాము.

పైన పేర్కొన్న ఉత్తరం ద్వారా BSNL EU, NEFT పై తప్పుడు ప్రచారం, అబద్ధపు ప్రచారం చేయుచున్నది అని స్పష్టమైనది.

**రామ్ షకీల్, అడిషనల్,** జిఎం. (ఎస్ఆర్), న్యూ ఢిల్లీ.

# బోనస్! బోనస్! బోనస్! తప్పుడు ప్రచారం BSNL EU

**No. BSNL/7-2/SR/2016 dt.: 6th April, 2016.**

**Subject : Notice for agitational programme - reg.**

This has reference to letter No.UF/1, dated 04.04.2016 received from you along with two other signatories giving a notice for Dharna at Corporate Office, Circle and SSA level on 07.04.2016 followed by total withdrawal of cooperation from 08.04.2016 onwards in support of your demands.

It is a matter of great concern that when membership verification has been notified and the election is scheduled to take place on 10th May, 2016, the main recognized representative union of non-executives is resorting to agitational programme on issues which are already before the management and discussions have taken place several times with the unions. Any agitational programme at this stage is totally illogical, illegal and uncalled for.

In your letter dated 04.4.2016 referred to above, you have categorically alleged that an under hand level deal was reached between the CMD, BSNL and NFTE to impose a two digit amount as PLI. This allegation is totally absurd and unfounded. The management has taken this very seriously and advise you to refrain from using such a language. When BSNL Employees Union didn't attend the meeting. It is not understood as to how this two digit amount has come into picture. This is far from truth and by way of giving wide publicity to this issue, the Union is lowering the image of the organization. Again, the union is advised to refrain from bringing uncorroborated information in the public domain. However, it is informed that no decision has been taken on PLI yet in this regard. Further the Board meeting is expected to be held soon.

Needless to mention taht membership verification should be our prime concern at this juncture and not the agitational programmes. Considering the overall interest of the company and the fact that Membership Verification porcess is in full swing. On behalf of the management, I request you not to proceed with your proposed agitational programme and cooperate with the management for smooth conduct of Membership Verification.

Sd/- **Ram Shakal,** Addl. GM (SR), BSNL C.O.

## NATIONAL FEDERATION OF TELECOM EMPLOYEES (NFTE)
## SC/ST EMPLOYEES WELFARE ASSOCIATION OF BSNL (SEWA)

### Agreement signed between NFTE - BSNL and SEWA - BSNl On 10th April, 2016 at Delhi

1. Both NFTE - BSNL and SEWA - BSNL agreed to Co-operate on all issues pertaining to the legitimate demands and grievances of SC/ST Employees working in BSNL.

2. NFTE - BSNL agreed to ensure reservation in promotional schemes i.e., in NEPP for non-executives at lowest rung to reduce the quantum of years.

3. Two seats will have to be allotted to SEWA - in the councils of all level by the NFTE - BSNL.

4. The Core-Committee also, the participation of SEWA - BSNL to be ensured.

5. In the ensuring wage negatations, consultations with SEWA - BSNl leaders and accommodating them in the negotations committee is ensured by NFTE - BSNL.

6. Whenever SEWA - BSNL prefer to proteost for protecting the reservations, NFTE - BSNL agreed to extend its supporots to their legitimate demands and struggles also.

7. While formulating policy matters, the views of the SEWA - BSNL to be taken into account SEWA - BSNL lealders to be accommodated in the policy making committee.

8. If any disputes arises regarding the nomication of members in the Councils / Committees, the CHQ of NFTE, SEWA will intervene and settle.

9. It is also agreed to canvass and mobilise the support of SEWA - BSNL members throughout the country in favour of NFTE - BSNL in the ensuring 7th Membership Verification.

10. While formulating the transfer policy, the participations of SEWA - BSNL leaders to be ensured and their interest will be protected at all levels.

**Signed by:**

**CHANDESHWAR SINGH,**
General Secretary, NFTE-BSNL.

**N.D.RAM,**
General Secretary,SEWA-BSNL.

**P.N.PERUMAL,**
National President, SEWA-BSNL.

**No. BSNL/5-1/SR/2015 dt.: 11th March, 2016.**

**Subject : Conduct of Seventh Membership Verification of non-executives' unions in BSNL - Extention of Trade Union facilities for the Verification Period - reg.**

This has reference to this letter N.CRO/ BSNL/MV/2016, dated 11th March, 2016 intimating the particulars of 19 Unions found eligible and willing to participate in the 7th Membership Verification on Non-Executive employees in BSNL.

With a view to facilitate the unons to effectively participate in the Membership Verification; the following facilities are extended to all the 19 Unions found eligile and willing to participate in the Membership Verification, for the period from the date of issue of notification, i.e., 11th March, 2016 to the date of announcement of results, i.e., 12th May, 2016.

- Space for Notice Board.
- Telephone facilities as per the existing procedure.
- Immunity from transfer as per existing rules.
- Special Casual Leave as per the existing procedure on proportionate time basis; and
- Grant of meeting at all India / Circle / Branch levels with the Officers concerned with the Membership Verification process on issues purely related to 7th Membership Verification process.

The recognition granted and facilities extended to the incumbent representative unions, i.e., BSNL Employees Union and NFTE-BSNL vide this office letter No.BSNL/ 5-1/SR/2012/Vol.II (ii), dated 25th April, 2013 shall remain valid upto 24th April, 2016.

Sd/- **Ram Shakal,**
Addl. GM (SR), BSNL C.O.

**No. BSNL/5-1/SR/Vol.II dt.: 25th April, 2016.**

**Subject : Conduct of Membership Verification of non-executives' unions in BSNL - Facilities - reg.**

This has reference to this office letter No.BSNL/5-1/2012/Vol.II (i), dated 25th April, 2013 under which recognition was granted to BSNL Employees Union and NFTE-BSNL as the Main and Second recognised Unions respectiely for a period of three years. Since, the recognition period has come to an end on 24th April, 2016, cosequently facilities extended to both the incumbent unions in terms of this office letter No.BSNL/5-1/2012/ Vol.II (i), dated 25th April, 2013 shall stand withdrawn. Similarly, limited facilities extended to NUBSNLW (FNTO) and BTEU (BSNL) on account of securing 2% votoes at all India level, shall also stand withdrawn.

However, with a view to facilitate all the 19 Unons to effectifely participate in the Membership Verificatin; the following facilities extended to all the participating unions shall continue to be enjoyed by them for the period from the date of issue of notificatin, i.e., 11th March, 2016 to the date of announcement of results, i.e., 12th May, 2016 -

❖ Space for Notice Board.
❖ Telephone facilities as per the existing procedure.
❖ Immunity from transfer as per existing rules.
❖ Special Casual Leave as per the existing procedure on proportionate time basis; and
❖ Grant of meeting at all India / Circle / Branch levels with the Officers concerned with the Membership Verification process on issues purely related to 7th Membership Verification process.

Sd/- **A.M.Gupta,**
GM (SR), BSNL C.O.

## ఎస్.సి. / ఎస్.టి. రిజర్వేషన్స్ హరించివేసిన బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్

భారత రాజ్యాంగములో ఎస్సి/ఎస్టివారికి అన్ని డిపార్ట్‌మెంట్లలో రిజర్వేషన్స్ కల్పించాలని పొందుపర్చబడి ఉన్నది. దీనిని అనుసరించి డైరెక్ట్ రిక్రూట్‌మెంట్స్‌లోను, ప్రమోషన్స్‌లోను రిజర్వేషన్లు అమలు జరుగుచున్నవి. దానిని ఖచ్చితంగా అమలుపర్చుటకు రోష్టర్ పాయింట్స్, రోష్టర్ రిజిష్టర్స్ విధానం దేశవ్యాప్తంగా ఉన్నది. మన డాట్‌లో కూడ ఖచ్చితంగా అమలుచేసినాము. ఎన్ఎఫ్‌టిఇ అధికారంలో ఉన్నంత కాలము అంతకుముందు ఉన్న ఓటిబిపి, బిసిఆర్ ప్రమోషన్స్‌లలో కూడ ఎస్.సి./ ఎస్.టి.లకు ప్రమోషన్లు అమలు చేయించాము. 16/26 సం॥ల కన్న తక్కువ సర్వీసు ఉన్న ఎస్.సి./ఎస్.టి. వారు ప్రమోషన్లు పొందుట మనం చూస్తూ వస్తున్నాము. ఈ రిజర్వేషన్ల ప్రక్రియను ఎవరూ అపలేనిది, ఎవరూ కాదు అనలేనిది. ఎన్ఎఫ్‌టిఇ యూనియన్ గుర్తింపు వచ్చిన తరువాత మొదటి సం॥లో అనగా 2002లో మైసూరు ఆల్ ఇండియా మహాసభలలో కూడ ఇబ్బందికరమైన పరిస్థితి ఉత్పన్నమైనప్పుడు ఎన్ఎఫ్‌టిఇ యూనియన్ సిహెచ్‌క్యూ నుండి ఒక లక్ష రూపాయలు వెచ్చించి సుప్రీంకోర్టులో పిటీషన్ వేయుట జరిగినది. అంతేగాక, డాట్/బిఎస్ఎన్ఎల్‌లో రిజర్వేషన్స్‌పై కంపైలేషన్స్ ఆఫ్ ఆర్డర్స్‌పై ఒక బుక్‌లెట్ కూడా వేయుట జరిగినది. ఎన్ఎఫ్‌టిఇ అధికారంలో ఉన్నంతకాలం ఈ రిజర్వేషన్స్‌ను ఖచ్చితంగా అమలు చేసినాము. ఎస్సి/ఎస్టి వారు ఏమాత్రం ఏ స్థాయిలో ఇబ్బంది పడలేదు. యూనియన్ అనే తేడాలేకుండా ఎస్సి/ ఎస్టి సోదరులకు సర్వీసు ఇచ్చిన చరిత్ర - ఎన్ఎఫ్‌టిఇకి ఉన్నది. 10 సం॥లు అధికారంలో ఉన్న మరియొక యూనియన్ చరిత్ర కూడా వారికి తెలియును.

కాని, 2006లో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ తెచ్చిన నాన్ ఎగ్జిక్యూటివ్స్ ప్రమోషన్స్ పాలసీలో అసలు రిజర్వేషన్స్ లేవు. ఎస్.సి. / ఎస్.టి.లకు రిజర్వేషన్స్ లేకుండా ఆమోదించుచూ సంతకం పెట్టిన ఏకైక యూనియన్ బిఎస్ఎన్ఎల్ ఈయూ. ఈ పాపంలో మరే యూనియన్‌కు సంబంధం లేదు.

ఇక్కడ సేవా సోదరులు గమనింపవలసిన విషయం ఏమనగా - నాన్ ఎగ్జిక్యూటివ్స్ ప్రమోషన్స్ పాలసీలో డాట్ ఎంప్లాయీస్‌కు 7 సం॥లకు బదులు 4 సం॥లకే ప్రమోషన్స్ ఇచ్చుటకు ఆమోదం తెలిపిన బిఎస్ఎన్ఎల్ ఈయూ ఇదేరకమైన ప్రతిపాదన ఎస్.సి. / ఎస్.టి. ఎంప్లాయీస్ విషయంలో ఎందుకు అవలంబించలేదు అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. కావున సేవా సోదరులు ఈ విషయాన్ని గమనంలోకి తీసుకోవలయును.

ఎన్ఎఫ్‌టిఇ అవలంబించు ప్రమోషన్ పాలసీలో రిజర్వేషన్స్ ఖచ్చితంగా అమలు చేయుదుము అని వాగ్ధానాలలో పెట్టుట జరిగినది. ఇదే విషయం మార్చిలో పాట్నాలో జరిగిన నేషనల్ కార్యవర్గ సమావేశములలో సేవా జనరల్ సెక్రటరీ కా॥ఎన్.డి. రాంగారి సమక్షంలో ఎన్ఎఫ్‌టిఇ జనరల్ సెక్రటరీ కా॥చండీశ్వర్ సింగ్‌గారు తెలియజేయుట జరిగినది. అంతేగాక, కంపాసినేషన్ అపాయింట్‌మెంట్స్‌లో కూడ ఎస్.సి. / ఎస్.టి. వారి తక్కువ వెయిటేజ్ పాయింట్స్‌లో ఉద్యోగం కల్పించుదుము అని వాగ్ధానాలలో పెట్టుట జరిగినది.

కావున సేవా సోదరులందరూ ఎన్ఎఫ్‌టిఇకి మద్దతు మరియు సపోర్ట్‌ను ఇచ్చి వారియొక్క హక్కులు పరిరక్షించుటకు సహకరించవలసినదిగా కోరుతూ ఇదే సౌకర్యము ముందు తరము వారికి అందించవలసిన కనీస బాధ్యత ప్రస్తుత సేవా సోదరులపై ఉన్నది. దీనిని అమలుచేయుటకు కట్టుబడియున్న యూనియన్ - ఎన్ఎఫ్‌టిఇ. కావున సేవా సోదరులందరూ ఎన్ఎఫ్‌టిఇకి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసినదిగా ప్రార్థన.

బాధాకరమైన విషయం ఏమనగా - ఒక దళిత వర్గానికి చెందిన వ్యక్తి జనరల్ సెక్రటరీగా ఉన్న యూనియన్‌నే రాజ్యాంగము కల్పించిన ఎస్.సి. / ఎస్.టి. హక్కులు హరించి వేసినది. ఈ విషయము ఏ సేవా ఎంప్లాయి జీర్ణించుకోలేని విషయం అయినప్పటికీ ఇది చరిత్ర చెప్పచున్న ప్రస్తుతం జరుగుచున్న పచ్చి నిజం. కావున

ఎన్ఎఫ్‌టిఇ కి ఓటు వేయండి !

ఎస్.సి. / ఎస్.టి. రాజ్యాంగ హక్కులను కాపాడండి !

## SC/ST EMPLOYEES WELFARE ASSOCIATION OF BSNL

**Regd. No.S58891/2007**

**(Only Recognized Association of BSNL)**

### జై భీమ్...

స్వతంత్ర భారతావనిలో జాతిని అత్యంత ప్రభావితం చేసిన వ్యక్తి డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్, కోట్లమంది అణగారిన వర్గాల సాధికారత కాంక్షకు ప్రతీకగా ఊరూరా విగ్రహమై నిలిచారు. ఒక చేత్తో పుస్తకం పట్టుకొని, మరోవైపు చూపుడు వ్రేలితో దారి చూపిస్తూ దళితవాడల్లోని యువతకు వేల సంవత్సరాలు వెనుకబాటుతనాన్ని అధిగమించగలమన్న గుండె ధైర్యాన్నిస్తున్నారు. వివక్ష ఎక్కడున్నా ప్రతిఘటించే సాహసాన్ని అందిస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే దళితులే కాదు... దేశంలో సాంఘిక అభద్రకు గురైన ఏ వర్గమైనా ఇప్పుడు స్ఫూర్తికోసం అంబేద్కర్‌లో చూస్తోంది. అందుకే ఆయన యావత్తు భారతావనికి దారి చూపిన దార్శనికుడు అయ్యారు.

డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర స్ఫూర్తితో బిఎస్ఎన్ఎల్‌లో పనిచేస్తున్న ఎసిసి/ఎస్‌టి ఉద్యోగుల అభ్యున్నతికోసం మనం అందరం 2007వ సంవత్సరంలో SEWA - BSNL నెలకొల్పుకొని రాజ్యాంగబద్ధంగా మన హక్కులను కాపాడుకుంటున్నాము. యావత్ భారతదేశంలో ట్రేడ్ యూనియన్స్‌తో సమానంగా మన సంస్థ పనిచేస్తోంది. అయితే, BSNL లోని కొన్ని కార్మిక సంఘాలు బహిరంగంగా యూనియన్ వెరిఫికేషన్స్ జరిగే సందర్భాలలో మన మద్దతు SEWA - BSNL తీసుకుంటున్నాయి.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ సర్వీసెస్ (DTS), భారత్ సంచార్ నిగమ్ లిమిటెడె (BSNL)గా మార్పు చెంది, 15 సంవత్సరాలు పూర్తి అయ్యింది. ఇప్పటివరకు 6 మెంబర్‌షిప్ వెరిఫికేషన్స్ జరిగిన విషయం అందరికీ తెలిసినదే. ఈ సందర్భంగా SEWA - BSNL మన సభ్యులైన SEWA - BSNL ఉద్యోగులు గమనించవలసిన విషయాలు మచ్చుకు కొన్ని.

సెప్టెంబర్ 2000 సంవత్సరంలో DTS ని BSNL గా మార్పు చేయటానికి కృతనిశ్చయంతో ఉండటంతో అప్పటి మెజారిటీ యూనియన్ NFTE మొక్కవోని దీక్షతో 3 రోజుల సమ్మె ద్వారా, 3 ప్రధాన డిమాండ్స్ సాధించుట జరిగినది.

1. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా BSNL లో విలీనమైన డిపార్ట్‌మెంట్ ఆఫ్ సర్వీసెస్ (DTS) ఉద్యోగులకు పెన్షన్ Rule 37 (A) CCS రూల్స్ 1972 ద్వారా కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి DoT BSNL లోని సర్వీసుని కలుపుకుని, IDA Pay Scales లోని మూలవేతనంపై పెన్షన్ చెల్లించుట. BSNL తర్వాత ఏ ఉద్యోగి అయినా ఉద్యోగం నుండి తొలగించబడినా, DoT సర్వీసుపై పెన్షన్ విధిగా చెల్లించే విధానం అమలుచేయించుట జరిగినది.

2. ఉద్యోగ భద్రత.

3. సెప్టెంబర్ 2000 నాటికి పార్ట్ టైం, క్యాజువల్ మజ్దూర్‌గా పనిచేస్తున్న దాదాపు లక్షా పదివేల (1,10,000) మందిని తేది 01.10.2000 నుండి రెగ్యులరైజ్ చేయించుట జరిగినది.

2002 నుండి 2004 వరకు మొదటి గుర్తింపు యూనియన్‌గా ఉన్న సమయంలో చేసిన మెడికల్ పాలసీ ఒప్పందం భారతదేశంలో నేటికీ అత్యుత్తమమైనది అనటంలో అతిశయోక్తి లేదు.

కాని 2004వ సంవత్సరంలో గుర్తింపు యూనియన్‌గా గెలుపొందిన BSNL EU పెన్షన్ గురించి మాట్లాడటానికి కూడా ఇష్టపడటం లేదు. వారి గుర్తింపుకాలంలో పెన్షన్‌కు ఎన్ని తూట్లు పొడుస్తున్నా బాధ్యతలేని యూనియన్‌గా కాలం గడిపింది. దీనికి నిదర్శనమే :

(1) డాట్ లెటర్ నెం.1-45/2003-బి తేది 15.06.2006 ద్వారా పెన్షన్ చెల్లింపుపై 60:40 అనే నిబంధనను అమలులోకి తీసుకువచ్చారు. ఈ నిబంధన ముందు ముందు రిటైర్ అయ్యేవారికి, రిటైరైనవారికి కూడా గొడ్డలి పెట్టు.

(2) 2007వ సంవత్సరంలో జరిగిన వేతన సవరణ అమలు ఉత్తర్వు డాట్ లెటర్ నెం.61-01/2040 ఎస్.యు. తేది 05.5.2014, 4వ పేరాలో 60:40 పెన్షన్‌పై నిబంధనని ప్రస్తావించినా కళ్ళు మూసుకుని సంతకం పెట్టిన ఘనత BSNL EU దే.

3. పెన్షన్ కంట్రిబ్యూషన్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎఫ్.ఆర్. 116 ప్రకారం ఉద్యోగి అసలు మూలవేతనంపై వసూలు చేస్తుంటే, ఉద్యోగులకు BSNL మాత్రం మాగ్జిమమ్ పే స్కేల్ మీద వసూలు చేస్తున్నారు. అయినా వీరి నాయకత్వంలో స్పందన లేదు.

4. పెన్షన్ చెల్లింపుపై 60:40 నిబంధనను అమలు చేయటం వల్ల తేది 01.01.2007 నుండి 31.05.2013 వరకు పనిచేసి రిటైర్ అయిన ఉద్యోగులకు 78.2% డిఏ విలీనమైన మూలవేతన సవరణ మరియు పెన్షన్ సవరణ నేటికీ జరుగలేదు. ఇదే కొనసాగితే BSNL ఉద్యోగులకు వేతన సవరణ జరిగినా పెన్షన్ సవరణ జరుగదు.

2007 సంవత్సరంలో జరిగిన 2వ వేతన సవరణ చేపట్టటంలో నిర్లక్ష్యం ప్రదర్శించింది. కేంద్ర ప్రభుత్వ పబ్లిక్ సెక్టార్స్ అన్నింటికీ 78.2% డిఏ మెర్జర్ కలిపి 01.01.2007 నుండి వేతన సవరణ చేయవలయునని డిపిఇ 07.05.2010 నాడు సంతకాలు చేసి, కార్మికుల ప్రయోజనాలు కాపాడటంలో ఘోరంగా విఫలమైంది. పాయింట్ టు పాయింట్ పే ఫిక్సేషన్ వలన సీనియర్లకు నష్టం జరిగింది. అనేకమంది ఉద్యోగులకు స్టాగ్నేషన్స్ వచ్చి ఆర్థికంగా నష్టపోతున్నారు.

కారుణ్య నియామకాలలో BSNL EU క్రొత్త పాయింట్ల నిబంధన తీసుకు వచ్చింది. దీనివలన చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలలో ఎక్కువమందికి ఉద్యోగాలు రావటం లేదు. కేవలం 51% పాయింట్లు దాటిన కేసులు మాత్రమే సర్కిల్ / కార్పొరేట్ ఆఫీసుకి పంపుతున్నారు. ఈ విధానాన్ని మార్చవలసిన అవసరం ఉంది.

డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ చట్టబద్ధంగా కల్పించిన ప్రకారం ఎస్‌సి/ఎస్‌టి ఉద్యోగుల నియామకాల సమయంలో అలాగే ప్రమోషన్స్ కాలపరిమితిలో కొన్ని రాయితీలు అందుబాటులో ఉండేవి. మనకు డాట్ / డిటిఎస్‌లో కూడా ఓటిబిపి / బిసిఆర్ / గ్రేడ్–4 ప్రమోషన్స్ కాలపరిమితిలో కొన్ని సడలింపులు వర్తించేవి. ఉదాహరణకు డిసి ఉద్యోగికి ఓబిటిపి ప్రమోషన్ రావాలంటే 16 సంవత్సరాలు సర్వీసు చేయాలి, కాని ఎస్‌సి/ఎస్‌టి ఉద్యోగులు 12 సంవత్సరాల సర్వీస్ చేస్తే చాలు ప్రమోషన్ వచ్చేది.

బిఎస్ఎన్ఎల్ అయిన తరువాత 2009వ సంవత్సరంలో అప్పటి గుర్తింపు యూనియన్ BSNL EU చేసుకున్న ఒప్పందం మేరకు 01.10.2000 నుండి అమలయ్యేలా నాన్–ఎగ్జిక్యూటివ్ ప్రమోషన్ పాలసీ (ఎన్ఇపిపి) 4,7,8, 8 సంలత్సరాల కాలపరితిమితో OR Entries తో ముడిపెడుతూ అమలులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమోషన్ పాలసీ (NEPP) SC/ST ఉద్యోగులకు ప్రమోషన్స్ కాలపరిమితిలో ఎటువంటి సడలింపులు లేవు. ఈ పాలసీ ద్వారా రాజ్యాంగం ప్రకారం SC/ST ఉద్యోగులకు ఉన్న హక్కులను హరించిన పాపం BSNL EU దే. అంతేకాదు, NEPP వలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు పెద్ద మొత్తాలలో జీతాలనుండి రికవరీ జరిగింది.

వీరి అలసత్వంవల్ల 78.2% DA మెర్జర్‌పై 77 నెలల అరియర్స్ ఉద్యోగులు కోల్పోయారు. మెడికల్, HRA 68.8% DA మెర్జర్‌పై అమలుచేసిన వేతనంపై మాత్రమే చెల్లిస్తున్నారు. అనాలోచిత ఒప్పందం వలన దాదాపు 6 సంవత్సరాలుగా బోనస్ పోయింది, మెడికల్ అలవెన్స్ పోయింది. ఎల్‌టిసి సదుపాయం కోల్పోయాం. మనకు చెల్లిస్తున్న ఫ్యామిలీ ప్లానింగ్ ఇంక్రిమెంట్, ట్యూషన్ ఫీజు, యూనిఫాం వాషింగ్ అలవెన్సు 1997 సంవత్సరంలో చెల్లించినవే. 11 సంవత్సరాలుగా గుర్తింపు యూనియన్‌గా ఉన్న BSNL EU అన్నింటా విఫలమైంది. ఎస్‌సి/ఎస్‌టి ఉద్యోగులకు తీవ్ర అన్యాయం చేసింది. దీనికి కారణం నిజాయితీ, నిబద్ధత, అనుభవం లేని నాయకత్వం గుర్తింపు యూనియన్‌గా ఉండటమే.

పిఎల్ఐ నుండి పిఎల్‌బి గా మార్పుచేసి 2014–15 సంవత్సరానికి బోనస్ చెల్లింపు కొరకు ఎన్ఎఫ్‌టిఇ పోరాడుతుంటే, సహకరించ పోగా మేనేజ్‌మెంట్ ఏర్పాటుచేసిన 19/10/2015, 30/03/16 మీటింగ్‌లకు BSNL EU జనరల్ సెక్రటరీ గైర్‌హాజర్ అవ్వటమే కాక, మేనేజ్‌మెంట్ ఎన్ఎఫ్‌టిఇ కుమ్మక్కు అయ్యారని అసత్య ప్రచారం చేసి, 07.04.2016వ తేదీన ధర్నా చేయటం, దానిపై కార్పొరేట్ ఆఫీసు వారు BSNL EU నాయకత్వానికి చేసిన హెచ్చరిక మనకు తెలిసిన విషయమే. వాళ్ళ అసహాయతను ఎదుట యూనియన్‌పై రుద్దటం వారి మానసిక రుగ్మతకు నిదర్శనం. "పేరు గొప్ప ఊరు దిబ్బ" లాగా ఉన్నది వీరి నైజం.

2013వ సంవత్సరంలో జరిగిన మెంబర్‌షిప్ వెరిఫికేషన్‌లో 2వ గుర్తింపు యూనియన్‌గా వచ్చిన ఎన్ఎఫ్‌టిఇ – బిఎస్ఎన్ఎల్ ఉద్యోగకులకు జరిగిన నష్టాన్ని, వారి ఆవేదనని అర్థం చేసుకుని బాధ్యతగల యూనియన్‌గా క్రియాశీలక పాత్ర పోషించుట వలన 78.2% డిఏ మెర్జర్ 2013 జూన్ నెలనుండి ఉద్యోగులకు మూలవేతనంలో కలుపబడింది.

NFTE-BSNL, SC/ST ఉద్యోగులకు సంబంధించిన 2 అంశాలను పార్లమెంటరీ కమిటీ మరియు లోక్‌సభ సెక్రటేరియట్ దృష్టికి తీసుకెళ్ళింది. NEPP లో క్వాలిఫయింగ్ సర్వీసు తగ్గింపు మరియు ఉద్యోగి మరణానంతరం SC/ST కుటుంబాలకు కారుణ్య నియామకాలలో పాయింట్ల సడలింపు కల్పించాలని కోరింది. వారి సాధనకై కట్టుబడి ఉంది.

కావున మన SEWA-BSNL కేంద్ర నాయకత్వం BSNL ఉద్యోగులకు గత 11 సంవత్సరాలుగా జరుగుతున్న ఆర్థిక నష్టాలకు చెక్ పెట్టాలంటే, సంస్థను లాభాల బాటలో నడపాలంటే 60 సంవత్సరాల ట్రేడ్ యూనియన్ అనుభవం, నిబద్ధత, నిజాయితీ, ముందుచూపు గల NFTE-BSNL మాత్రమే సమర్థవంతమైన యూనియన్ అని గుర్తించి SC/ST ఉద్యోగుల అభ్యున్నతిని కాంక్షిస్తూ 7వ మెంబర్‌షిప్ వెరిఫికేషన్ సందర్భంగా బేషరతుగా మద్ధతు ప్రకటించింది. BSNL సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు "చేతులు కాలాక ఆకులు పట్టుకోవటం" రీతిన కాకుండా... సరైన కాలంలో... సరైన నిర్ణయం తీసుకోవలసిన సమయం ఆసన్నమైంది. 2017వ సంవత్సరంలో జరుగబోయే వేతన సవరణ డాట్ నుండి BSNL లో అబ్జార్బ్ అయిన ఉద్యోగులందరికీ చిట్ట చివరిది. ఈ మూలవేతనంపై మాత్రమే పెన్షనరీ బెనిఫిట్స్ పొందగల్గుతారు. ఈ విషయాన్ని విజ్ఞతతో ఆలోచించి, ప్రతి ఉద్యోగి 10.05.2016 నాడు జరిగే 7వ మెంబర్‌షిప్ వెరిఫికేషన్‌లో "సీరియల్ నెం.16" NFTE-BSNL గుర్తుపై మీ అమూల్యమైన ఓటువేసి అత్యంత మెజారిటీతో గెలిపించవలసినదిగా ప్రార్థిస్తున్నాము.

దార్శనికుడి అడుగుజాడలలో నడుద్దాం! మనకు రాజ్యాంగపరంగా కల్పించిన హక్కులను కాపాడుకుందాం! ఈ ఉద్యమంలో మనకు సహాయ సహకారాలు అందిస్తామని ముందుకు వచ్చిన NFTE-BSNL ని బలపర్చుదాం! కలసి పనిచేద్దాం! మన భవిష్యత్తు మన చేతులలోనే ఉంది.

జై భీమ్... జై భీమ్... జై భీమ్...

భవదీయుడు,

**B.Hanumantha Rao,**
Dy.GS, CHQ - AP Circle

**సీరియల్ నెం. ఎన్నికల గుర్తు**

**16**

**పోలింగ్ తేది : 10.05.2016**

## బోనస్ చెల్లింపుపై బిఎస్ఎన్ఎల్ఈయు నిర్వాకం - కార్మికులకు నష్టదాయకం

### బోనస్సు చెల్లించవద్దు అని ఆందోళనకు దిగి చారిత్రాత్మక కార్మిక ద్రోహమునకు పాల్పడిన బిఎస్ఎన్ఎల్ ఈయూ

బోనస్ ఉత్పత్తి ప్రాతిపదికన చెల్లించవలయును అని ఎన్ఎఫ్టిఇ సమ్మె నోటిసు ద్వారా 1971వ సం॥లో చట్టం చేయబడినది. అప్పటినుండి టెలికాం కార్మికులకు బోనస్ ప్రతి సం॥రం దసరా పండుగకు చెల్లించబడుచున్నది. ప్రతి సం॥రం దసరా పండుగ వచ్చిందంటే టెలికం డిపార్ట్‌మెంట్‌కు, ఎంప్లాయీస్‌కు బోనస్ వచ్చును అని ఆయా కుటుంబాలలో ఆనందం వెల్లివిరిసేది. దేశం మొత్తంమీద అత్యధికంగా 75 రోజులకు బోనస్ తీసుకున్న ఘనచరిత్ర టెలికం డిపార్ట్‌మెంట్ సొంతం. నేడు దేశంలో ప్రైవేట్ సెక్టార్‌లో పనిచేయుచున్న జూట్ మిల్, పప్పుల మిల్, అనార్గనైజేషన్ సెక్టార్, ఫ్యాన్సీ షాపులలోని పనిచేయుచున్న కార్మికులకు సం॥లో ఏదో ఒక పండుగకు బోనస్ చెల్లించబడుచున్నది. కాని 60 సం॥ల చరిత్ర కల్గిన బిఎస్ఎన్ఎల్ కార్మికులకు బిఎస్ఎన్ఎల్ఈయూ నిర్వాకం వల్ల బోనస్ అనేది లేకుండా పోయినది. లాభనష్టాలతో ప్రమేయం లేకుండా ఉత్పత్తి ఆధారంగా బోనస్ చెల్లించాలి అనే ఎన్ఎఫ్టిఇ చేయించిన అగ్రిమెంట్, చట్టాలను మార్పించి 2004వ సం॥రం ఎన్ఎఫ్టిఇ గుర్తింపు కోల్పోయిన తరువాత 2006 సం॥లో **లాభాల ప్రాతిపదికన పెరఫార్‌మెన్స్ పద్ధతిన బోనస్ చెల్లించాలి అని సంతకం పెట్టి బిఎస్ఎన్ఎల్ఈయూ యూనియన్ చారిత్రాత్మక తప్పిదం చేసింది** అని చెప్పక తప్పదు. లాభాలతో సంబంధం లేకుండా బోనస్ చెల్లించాలి అని, డిబిపిఇ గైడ్‌లైన్స్, కేంద్ర ప్రభుత్వ 6వ వేతన సంఘ సిఫార్సు చేసినప్పటికి లాభాల ప్రాతిపదికన, ఎక్సలెంట్, వెరీగుడ్, గుడ్, యావరేజ్, పూర్ అనే గ్రేడింగ్ తీసుకువచ్చి బోనస్ చెల్లించాలి అని కార్మికులకు నష్టపర్చుటయేగాక కార్మిక ద్రోహమునకు పాల్పడినది. దూరదృష్టి లేమికి ఇది నిదర్శనం. దానిని అనుసరించి రూ.10,000/–లు నుండి రూ.3500/–లు వరకు చెల్లించబడి రూ.3500/–లు వద్ద 2010లో బోనస్ చెల్లింపు నిలుపుదల చేయబడినది. అనగా దాదాపు ఆరు సం॥ల నుండి బోనస్ అనే పదాన్ని బిఎస్ఎన్ఎల్ కార్మికులు పూర్తిగా మర్చిపోయేటట్లు చేసినది బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్. పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో పోస్ట్ కార్డ్ ముద్రించుటకు రూ.7.25లు అగుచున్నది. కాని ప్రజలకు రూ.1.00 అమ్ముచున్నారు. రూ.6.25లు నష్టము వచ్చుచున్నప్పటికి బోనస్ చెల్లించుచున్నారు. అదే ప్రాతిపదికన ఇన్‌కంటాక్స్, సెంట్రల్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లకు బోనస్ చెల్లించుచున్నారు. కాని 2013వ సం॥లో ఎన్ఎఫ్టిఇ యూనియన్ గుర్తింపులోనికి వచ్చిన తరువాత మాత్రమే "బోనస్" అనే పదానికి జీవంపోసి బోనస్ అనేది లాభాలతో కూడుకున్నది కాదు. ఉత్పత్తి ప్రాతిపదికన చెల్లించబడేది అనే భావనను మేనేజ్‌మెంట్‌చే ఒప్పించి ఉత్పత్తి ప్రాతిపదికన బోనస్ చెల్లించబడుటకు డాట్ / డిపిఇకి రిఫర్ చేయవలసిన అవసరం లేదు అనే వాదన మేనేజ్‌మెంట్ ముందు బలంగా వినిపించిన యూనియన్ ఎన్ఎఫ్టిఇ. బోనస్‌పై మీటింగ్‌కు హాజరు కాకుండా, మోసపూరిత భావనతో డిలే టాక్టిక్స్‌కు బిఎస్ఎన్ఎల్ ఈయూ అవలంబించుచున్న పరిస్థితులలో బోనస్ చెల్లింపు రూ.3500/–లు వరకు చెల్లించబడి రూ.3500/–ల వద్ద ఆగిపోయినది. కావున మరల రూ.3500/–లు అడ్‌హాక్ బోనస్‌గా చెల్లించాలి అని ఎన్ఎఫ్టిఇ యూనియన్ డిమాండ్ చేయుచుండగా, ఎలాంటి ప్రాతిపదిక లేకుండా ఆచరణకు అమలుకాని విధంగా అసలు బోనస్ చెల్లించబడకుందదు అనే భావనతో ఒక నెల వేతనం బోనస్‌గా చెల్లించాలి అని బిఎస్ఎన్ఎల్ ఈయూ మోసపూరితంగా అడుగుట జరిగినది. కార్మికులకు అసలు బోనస్ చెల్లించకూడదు అనేది బిఎస్ఎన్ఎల్ ఈయూ అభిప్రాయము. ఎందుకనగా 2004 నుండి 2016 వరకు 11 సం॥లు గుర్తింపులో ఉండి సాధించలేనిది, ఇప్పుడు చెల్లించనట్లయి అది ఎన్ఎఫ్టిఇ ఖాతాలోనికి పోతుంది అదీ బిఎస్ఎన్ఎల్ ఈయూ దురభిప్రాయంతో అసలు కార్మికులకు బోనస్సే చెల్లించబడకూడదు అని భావన కార్మికులు జీర్ణించుకోలేకపోవుచున్నారు.

బోనస్ చెల్లింపు అనే డిమాండ్ మరుగున పడిపోగా ఎన్ఎఫ్టిఇ గుర్తింపులోనికి వచ్చిన తరువాత మాత్రమే బోనస్ చెల్లించుటకు మేనేజ్‌మెంట్‌చేత అంగీకరింపజేసి, మేనేజ్‌మెంట్ గుర్తింపు యూనియన్స్‌తో మూడు జాయింట్ మీటింగ్‌లు పెట్టించుట జరిగినది. తేది 31.10.2015న మీటింగ్ జరుగగా మేనేజ్‌మెంట్ పెర్ఫార్‌మెన్స్ అనే పద్ధతికి ఎన్ఎఫ్టిఇ యూనియన్ అంగీకరించదు అని ఖచ్చితంగా చెప్పుటయేగాక బోనస్ అనేది ఉత్పత్తి ప్రాతిపదికనగానే ఉండాలి అని నొక్కి చెప్పుటయే గాకా మినిమం బోనస్ చెల్లింపు నిర్ణయమునకు పట్టుబట్టుట జరిగినది. పిఎల్‌బి నాన్ ఎగ్జిక్యూటివ్‌కు మాత్రమే వర్తించును అని తెలియజేయుట జరిగెను. టార్గట్స్ వాస్తవమునకు విరుద్ధముగా ఉండుటవలన నిర్ణయం తదుపరి మీటింగ్‌కు వాయిదాపడగా, అడ్‌హాక్ బోనస్ చెల్లించాలి అని డిమాండ్ చేయుట జరిగినది. ఎన్ఎఫ్టిఇ ఒత్తిడి మేరకు సెంట్రల్ జెఏసిలో తేది 06.10.2015న లంచ్ అవర్‌లో డిమాన్‌స్ట్రేషన్స్, 19.10.2015న డే-లాంగ్ ధర్నా దేశవ్యాప్తంగా నిర్వహించుట జరిగినది. తేది 19.10.2015న జరగవలసిన మీటింగ్ బిఎస్ఎన్ఎల్ ఈయూ జనరల్ సెక్రటరీ హాజరుకాని కారణంగా మీటింగ్ జరగలేదు. బోనస్ చెల్లించకూడదు అనే భావనతోనే బిఎస్ఎన్ఎల్ ఈయూ ముందుకు సాగుచున్నది. కాని ఖచ్చితంగా బోనస్ చెల్లించాలి అనే ధృడ సంకల్పంతో ఎన్ఎఫ్టిఇ ముందుకు సాగుచున్నది. భారతదేశంలోని బిఎస్ఎన్ఎల్ కార్మికులు అందరు ఎంతో ఆశతో బోనస్ చెల్లింపు విషయంలో ఎన్ఎఫ్టిఇ వైపు చూచుచున్నారు. **సూర్యుడు తూర్పున ఉదయించును అనేది ఎంత సత్యమో బోనస్ కొరకు ఎన్ఎఫ్టిఇ అవిరామ కృషి చేయుచున్నది అనేది అంతే సత్యము** అనేది జగమెరిగిన విషయం. కావున ఎన్ఎఫ్టిఇ బోనస్ సాధించి కార్మికులకు చెల్లింప చేస్తున్నది అనే ధృడ సంకల్పంతో ముందుకు సాగుచున్నదట. బోనస్

ఎన్ఎఫ్‌టిఇతోనే సాధ్యం అనేది దేశవ్యాప్తంగా కార్మికుల అభిప్రాయం. ఈ కార్యసాధనే ఎన్ఎఫ్‌టిఇ గుర్తింపు యూనియన్‌గా ఉండుట అవసరం అని కార్మికులందరు అభిప్రాయపడుచున్నారు.

కాని బిఎస్ఎన్ఎల్ కార్మికులకు బోనస్ చెల్లించబడకూడదు అనే దురభిప్రాయంతో మేనేజిమెంట్ తేది 30.03.2016 ఏర్పాటుచేసిన మీటింగ్‌కు హాజరు కాలేదు. బిఎస్ఎన్ఎల్ ఈయూ జనరల్ సెక్రటరీ బోనస్ మీటింగుకు హాజరు కాకపోవటం ఇది రెండవసారి. కారణం కార్మికులకు బోనస్ చెల్లించబడకూడదు అనేది వారి ఎజెండా. మార్చి 29వ తేదీన బిఎస్ఎన్ఎల్ ఈయూ జనరల్ సెక్రటరీ కార్పొరేట్ ఆఫీసులో ఉండి, చైర్మన్, డైరెక్టర్ (హెచ్ఆర్)లతో చాల విషయములపై చర్చలు జరిపారు. 30 వ తేదీ బోనస్ మీటింగ్ కలదు అనే విషయం వారికి వ్రాతపూర్వకంగా తెలియజేయుట జరిగినది. కా॥అభిమన్యు హాజరయ్యే నిమిత్తం తేది 30.03.2016 న మధ్యాహ్నం 2 గం.లకు జరగవలసిన మీటింగ్ ఉదయం 10 గం.లకు మార్పు చేయుదుమని తెలియజేయుట జరిగినది. కాని కా॥అభిమన్యుగారు తేది 30.03.2016 న మధ్యాహ్నం 1 గం.కు ఢిల్లీలో ఉన్నారు. మీటింగ్‌కు హాజరుకాలేదు మరియు ఎవరినీ నామినేట్ చేయలేదు. కారణం – కార్మికులకు బోనస్ చెల్లింపు బిఎస్ఎన్ఎల్ ఈయూకు ఇష్టం లేదు. ఎన్ఎఫ్‌టిఇ తరపున మన యూనియన్ జాతీయ అధ్యక్షులు కా॥ఇస్లాం అహ్మద్‌గారు హాజరై, అడహాక్ బోనస్ చెల్లించవలయును, 6 సం॥ల నుండి బిఎస్ఎన్ఎల్ కార్మికులకు బోనస్ నిరాకరించబడు చున్నది, ఫార్ములా తయారు అయిన తరువాత మిగిలిన మొత్తం చెల్లించవచ్చును అని దృఢంగా తెలియజేయుట జరిగినది. అంతేగాని 2 డిజిట్స్ బోనస్ అడుగుటకాని, అంగీకరించుటగాని జరుగలేదు. అసలు 2 డిజిట్స్ బోనస్ చెల్లింపు అనే విషయం మీటింగ్‌లో ప్రస్తావనకు రాలేదు. అడహాక్ బోనస్ చెల్లించుటకు నిర్ణయం తీసుకొనబడినది. ఎంత ఇవ్వాలి అనే విషయం సిఎండి గారికి వదలివేయుట జరిగినది. తుది నిర్ణయం బిఎస్ఎన్ఎల్ బోర్డ్ మీటింగ్‌లో నిర్ణయించబడును. తేది 30.03.2016 న జరిగిన మీటింగ్‌లో అడహాక్ బోనస్ చెల్లింపు నిర్ణయంలో కంగుతిన్న బిఎస్ఎన్ఎల్ ఈయూకు మైండ్ బ్లాక్ అయినది. విచక్షణారాహిత్యమును కోల్పోయి కార్మికులకు బోనస్ చెల్లించవద్దు అని దేశవ్యాప్త అందోళనకు పిలుపు ఇచ్చి తేది. 01.04.2016 న డిమాన్‌స్ట్రేషన్స్ తేది 07.04.2016 న నిర్వహించుట జరిగినది. ఇది బిఎస్ఎన్ఎల్ ఈయూ చేసిన చారిత్రాత్మక తప్పిదం. మేనేజ్‌మెంట్ తమ కార్మికులకు బోనస్ చెల్లించెదము – చర్చలకు రండి అని గుర్తింపు యూనియన్స్‌కు తెలపగా – వద్దు అని ఆందోళనకు దిగిన యూనియన్‌ను స్వతంత్ర భారత ట్రేడ్ యూనియన్ చరిత్రలో ఇప్పుడే మనం చూస్తున్నాము.

"ఇది కార్మిక దోహదమా? లేక కార్మిక ద్రోహమా?" అనే విషయం కార్మికులే నిర్ణయించవలయును.

ఈ సందర్భములో ఈ క్రింది విషయములు గమనించ వలయును.

1. బిఎస్ఎన్ఎల్ కార్మికులకు 6 సం॥ల నుండి బోనస్ చెల్లించబడుటలేదు.

2. 2004 నుండి 2016 వరకు అనగా 11 సం॥ల నుండి గుర్తింపు యూనియన్‌గా ఉన్న బిఎస్ఎన్ఎల్ ఈయూ ఏనాడూ బోనస్ చెల్లింపునకు ఆందోళనా కార్యక్రమము నిర్వహించలేదు. బోనస్ చెల్లింపుకు మేనేజ్‌మెంట్ ముందుకురాగా, వద్దు అని ఆందోళనకు దిగుటకు కారణం ! కేవలం ఎన్నికలు. వాటిలో లాభం పొందటమేనా? కార్మికులారా ఆలోచించండి.

3. లాభాలతో ముడిపడిన బోనస్ చెల్లింపుకు బిఎస్ఎన్ఎల్ ఈయూలు అంగీకరించి సంతకం చేయుటవలన నేడు 6 సం॥ల నుండి బిఎస్ఎన్ఎల్ కార్మికులకు బోనస్ చెల్లించబడుట లేదు అనే విషయం సుస్పష్టం. 6 సం॥ల నుండి కార్మికులకు బోనస్ రాకపోవుటకు ముద్దాయిగా నిలబడినది – బిఎస్ఎన్ఎల్ ఈయూ (ఎంప్లాయీస్ యూనియన్).

4. బోనస్ సాధించినది ఎన్ఎఫ్‌టిఇ కాగా, బోనస్ సరెండర్ చేసినది బిఎస్ఎన్ఎల్ ఈయూ. ఇవి చరిత్ర చెప్పే విషయములు.

5. బోనస్‌పై బిఎస్ఎన్ఎల్ ఈయూ మూసేసిన ద్వారములు ఎన్ఎఫ్‌టిఇ తెరిపించి పునః ప్రారంభించినది. అంతేగాక, ఎన్ఎఫ్‌టిఇ రెండు అంకెల బోనస్ అడిగినది అని మేనేజ్‌మెంట్, ఎన్ఎఫ్‌టిఇల మధ్య తెరవెనుక ఒప్పందము జరిగినది అని దేశవ్యాప్తంగా అబద్ధపు ప్రచారమునకు దిగినది. అందుకు మేనేజ్‌మెంట్ తీవ్రంగా స్పందించి తేది 06.04.2016న బిఎస్ఎన్ఎల్ ఈయూ కార్యదర్శికి వార్నింగ్ లెటర్ ఇచ్చుటతోపాటు ఎన్ఎఫ్‌టిఇ 2 డిజిట్స్ బోనస్ అడగలేదు అని మరియు మేనేజ్‌మెంట్ ఎన్ఎఫ్‌టిఇల మధ్య తెరవెనుక ఒప్పందము జరిగినది అనే అబద్ధపు ప్రచారం చేయుచూ, దీనిని మేనేజ్‌మెంట్ తీవ్రముగా పరిగణించును అని తెలియజేయుట జరిగినది.

పై మేనేజ్‌మెంట్ లెటర్ ద్వారా బిఎస్ఎన్ఎల్ ఈయూ అసలు రంగు, బండారం బయటపడినది. దానిని కప్పి పుచ్చుకునేందుకు నానా ప్రయత్నములు చేయుచూ పడరాని పాట్లు పడుచున్నది.

ఈ సందర్భములో ఒక విషయం మాత్రం సుస్పష్టం – బోనస్ అనేది సాధించినది ఎన్ఎఫ్‌టిఇ, మరల పునః ప్రారంభించి బిఎస్ఎన్ఎల్ కార్మికులకు చెల్లింపజేసినది ఎన్ఎఫ్‌టిఇ.

బోనస్ – బిఎస్ఎన్ఎల్ కార్మికులకు మరల బిఎస్ఎన్ఎల్ బోర్డ్‌చే ఆమోదింపజేసి అతి త్వరలో పేమెంట్ చేయించును అని తెలియపరచుచున్నాము.

కావున రానున్న ఎన్నికలలో ఎన్ఎఫ్‌టిఇని 51% ఓట్లతో గెలిపించి కార్మికులకు మేలైన సర్వీసులు అందించుటకు సహకరించవలసిదిగా కోరి ప్రార్థించుచున్నాము.




**బిఎస్ఎన్ఎల్ రక్షణకు, ఉద్యోగ భద్రతకు కీలక 2017 వేతన ఒప్పందంనకు 60 సంవత్సరముల అనుభవం, నిబద్ధత కలిగిన యూనియన్‌ను గెలిపించండి.**

## సీరియల్ నెం. ఎన్నికల గుర్తు

# 16

## పోలింగ్ తేది : 10.05.2016

Editor, Printer & Publisher : Ch.Chandrasekhara Rao for Members of NFTE BSNL, A.P. Circle, Telecom Housse, # 3-4-1013/9, Barkathpura, Hyderabad-27. Cell : 9441101999 Printed at Akruthi Offset Printers, Chikkadpally, Hyderabad. No. of Copies : 6000